శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



## ఉత్తరాఖండ్ రాష్ట్రం పర్యటనలో కమిషనర్

**నెల్లూరు కార్పొరేషన్, మే 6 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ.నందన్ ఉత్తరాఖండ్ రాష్ట్ర డెహ్రాడూన్ నగరం ఎస్ఐడిసియుఎల్ ప్రాంతంలోని స్పర్స్ సిసిటిపి కెమరాల తయారీ కేంద్రాన్ని ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రహంతుజానీతో కలసి బుధవారం సందర్శించారు.



## 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో పర్యటించిన మంత్రి నారాయణ

- రాష్ట్రంలో 14వేల కోట్లతో మంచినీటి సరఫరా ప్రాజెక్టు పనులు
- అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద రాష్ట్రానికి మరో 14 వేల కోట్ల రూపాయలు మంజూరు
- అందులో నెల్లూరు అభివృద్ధికి 700కోట్లు కేటాయించమని కోరాను
- మంత్రి నారాయణ



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు లో గతంలో ఎన్నడూ లేనంత అభివృద్ధి ఇప్పుడు జరుగుతుందని, వైసీపీ తెలుసుకోవడానికి వైఎస్సార్‌సీపీ నేతలు విమర్శలు చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారో కూడా వాళ్ళకే తెలీదు, దారితప్పిన దాన్యులు ఇచ్చే సమాచారంతో బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు, సరైన సమాచారం కావాలంటే ఆర్టీఐ ద్వారా రాయల్‌గా తీసుకోవచ్చు, తప్పుడు ఆరోపణలు చేస్తే అబాసుపాలు కాక తప్పదు, ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే తిరిగి తీసుకుంటాం.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ హెచ్చరించారు. కార్పొరేషన్ పరిధిలో ఎక్కడ ఆక్రమణ జరిగినా స్థానికులు సమాచారం ఇస్తే వెంటనే చర్యలు తీసుకుంటామన్నారు. నెల్లూరు సిటీలో అభివృద్ధి పరుగులుపెడుతుంటుంది. బుధవారం ఉదయం 11వ డివిజన్ ఎన్టీఆర్ నగర్‌లో మంత్రి నారాయణ పర్యటించి, క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇంటి పట్టాలు మంజూరుకు కృషి చేస్తానని ప్రతి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ నేతల విమర్శలపై నిప్పులు చెరిగారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 వేల కోట్లతో మంచినీటి ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద మరో 14 వేల కోట్లు మంజూరు కానున్నాయని వెల్లడించారు. ముఖ్యంగా నెల్లూరు అభివృద్ధి కోసం 700 కోట్లు కేటాయించాలని కోరినట్లు తెలిపారు. గతంలో ఎన్నడూ లేనంత నిధులు రాబట్టి అభివృద్ధి చేస్తుంటే వాస్తవాలు తెలుసుకోకుండా వైసీపీ నేతలు బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. దారితప్పిన దాన్యులు ఇచ్చే సమాచారంతో తప్పుడు ఆరోపణలు చేస్తే అభాసుపాలు కాక తప్పదని హెచ్చరించారు. ఆర్టీఐ ద్వారా రాయల్‌గా సమాచారం సేకరించి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని విపక్షాలకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాత అశోక్, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఏడీసీ హేమలత, మాజీ జడ్పీటీసీ విజితారెడ్డి, టీడీపీ మహిళా విభాగం నేతలు కపిర రేవతి, రాజేశ్వరి, డివిజన్ క్లస్టర్ ఆవుల శ్రీనివాస్, ప్రెసిడెంట్ నాగేంద్ర, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## సింహపురిలో ఘనంగా మహానాడుకు భూమిపూజ కార్యక్రమం

- ఇఫ్కో సెజ్‌లో లక్షలాది కార్యకర్తలకు సరిపడా భారీ ఏర్పాట్లు
- మే 27 నుంచి మూడు రోజుల పాటు టీడీపీ మహాసభలు





**కొడవలూరు (నెల్లూరు), మే 6, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మక వార్షిక మహాసభమహానాడు" నిర్వహణకు నెల్లూరు జిల్లా సిద్ధమవుతోంది. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా సింహపురి వేదికగా మహానాడు జరగనుండటంతో జిల్లా వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది. కొడవలూరు మండలం రేగడిచెలిక లోని ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రాంగణంలో బుధవారం ఉదయం ఘనంగా భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా టెంకాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించిన నాయకులు, వెంకటగిరి పోలేరమ్మ కుంకుమ, పెంచలకోన గంధాన్ని సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి దంపతులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

**మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ,** మహానాడు కార్యకర్తలకు పండుగలాంటిదని అన్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆదేశాల మేరకు 2200 ఎకరాల విస్తీర్ణం కలిగిన ఇఫ్కో సెజ్ను వేదికగా ఎంపిక చేశామని తెలిపారు. లక్షలాది మంది కార్యకర్తలు తరలివచ్చినా ఎలాంటి ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. రాష్ట్ర భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే కీలక తీర్మానాలు మహానాడులో తీసుకోబోతున్నట్లు వెల్లడించారు.

**మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ** నెల్లూరు జిల్లాకు మహానాడు రావడం చారిత్రాత్మకమన్నారు. జిల్లా నాయకులు, కార్యకర్తల సమిష్టి కృషితో మహానాడును రాష్ట్రంలోనే ఆదర్శంగా నిలిచేలా నిర్వహిస్తామని తెలిపారు. వచ్చే ప్రతి కార్యకర్తకు ఆతిథ్య సత్కారాల్లో ఎలాంటి లోటు ఉండదన్నారు.



**నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి మాట్లాడుతూ** మహానాడు విజయవంతానికి అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. పార్టీ పిలుపు వచ్చిన ప్రతిసారీ నెల్లూరు జిల్లా ముందుండేదని, ఈసారి కూడా మహానాడును ఘనవిజయంగా నిలబెడతామని పేర్కొన్నారు.

**కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ** "శభాష్" అని పార్టీ అధిష్టానం మెచ్చుకునేలా మహానాడు నిర్వహిస్తామని తెలిపారు. నెల్లూరు జిల్లాకు వచ్చిన ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటామని చెప్పారు. కార్యకర్తలకు మూడు రోజుల పాటు పండుగ వాతావరణం ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు.

**టీడీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ,** మహానాడు నిర్వహణ బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తల సహకారంతో మహానాడును చరిత్రలో నిలిచేలా నిర్వహిస్తామని పేర్కొన్నారు.

భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోటంరెడ్డి శ్రీధర్రెడ్డి, కురుగొండ్ల రామకృష్ణ, కావ్య కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్కుమార్, టీడీపీ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఏపీ ఇన్ల్యాండ్ వాటర్వేస్ అథారిటీ ఛైర్మన్ డా. జెడ్ శివప్రసాద్, నుడా ఛైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర వేతనాల కమిటీ ఛైర్మన్ పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, మేయర్ దేవరకొండ సుజాత, డిప్యూటీ మేయర్లు రూప్కుమార్ యాదవ్, తహసీన్, రూరల్ డి.ఎస్.పి ఘట్టమనేని శ్రీనివాసరావు, కొడవలూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ రావు, తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు, ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మహానాడు కార్యక్రమాన్ని ఇంటి పండుగలాగా చేసుకుందాం

ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి మే 6 ప్రభాతవార్త** మహానాడు కార్యక్రమం మన జిల్లాలో కోవూరు నియోజకవర్గంలో పెట్టుడం మన అదృష్ట మని కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి తెలి పారు. బుచ్చిరెడ్డిపాళెం మున్సిపాల్టీలోని ఎస్ఎస్ కళ్యాణ మండపంలో జరిగిన టిడిపి నాయకుల సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతు నాయకులు కార్యకర్తలు మహానాడు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజ యవంతం చేయాలనిఆమె సూచించారు. నెల్లూరు జిల్లాలో మొట్ట మొదట ఈకార్యక్రమం చేసుకోవడం నాయకులు,కార్యకర్తలకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు మన జిల్లాలో మహానాడుకార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది ప్రతి నాయకుడు,కార్యకర్త దీనిని ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి, చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, పార్లమెంటరీ ఉపాధ్యాక్షులు ఎం.వి శేషయ్య, పార్టీ నగర్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ,దొడ్ల కోదండరా మిరెడ్డి, గౌరవాధ్యక్షులు టంగుటూరు మల్లికార్జునరెడ్డి, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమా ర్‌రెడ్డి, రూరల్ అధ్యక్షులు జగదీష్, మౌళి, కౌన్సిలర్ అందె ప్రత్యూషా, రాచూరు సత్యనారాయణ ,మైనార్టీనాయకులు ఫర్వీనా, షబ్బీర్, కౌన్సిలర్ తాళ్ళ వైష్ణవి, వైష్ణవి, తాళ్ళ నరసింహస్వామి, దశరద్, వల్లూరు శ్రీనివాసులు, అమర్‌నాద్‌రెడ్డి, దళితనాయకులు ఉసురుపాటి ప్రసాద్ గుబ్బా సురేష్, జొన్నవాడ మాజీ సర్పంచ్ పెం చలయ్య, పెనుబల్లి మాజీ సర్పంచ్ ఓడా పెంచలయ్య, పలువురు టిడిపినాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కి వెళ్లిన జిల్లా కలెక్టర్ శుక్ల

**నెల్లూరు కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం 7వ విడత (4.7) కలెక్టర్ల కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు సిద్ధం అయింది. సీఎం చంద్రబాబు నేతృత్వంలో 28 జిల్లా కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహించేందుకు మే 7, 8 తేదీలను ఖరారు చేసింది. ఈ సారి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌ను సచివాలయంలో కాకుండా నూతన సీఆర్‌డీఏ కార్యాలయంలో నిర్వహించే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. సీఆర్‌డీఏ భవనంలోని కాన్ఫరెన్స్ హాల్ పెద్దగా ఉండడంతో పాటు ఆధునాత టెక్నాలజీతో సిద్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,హిమాన్షు శుక్ల రెండు రోజుల పాటు కలెక్టర్ కాన్ఫరెన్స్‌లో పాల్గొనున్నారు.



## చింతలదేవి జాతీయ కామధేను బ్రీడింగ్ సెంటర్ అభివృద్ధికి ప్రత్యేక యాక్షన్‌ప్లాన్ : మంత్రి ఆనం



**కావలి, మే 6 ప్రభాతవార్త :** కొండాపురం మండలంలోని చింతలదేవి జాతీయ కామధేను పశుగణాభివృద్ధి సంస్థ అభివృద్ధిపై కావలి, ఉదయగిరి, ఎమ్మెల్యేలు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పవుసంవర్ధకశాఖ అధికారులతో ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. బ్రీడింగ్ సెంటర్ ప్రస్తుత స్థితిగతులు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులను మంత్రి ఆనంకు పశుసంవర్ధకశాఖ ఇన్‌చార్జ్ జాయింట్ డైరెక్టర్ వివరించడం జరిగింది. అనంతరం మంత్రి మౌళిక వసుతులు పనుల పురోగతి కోసం రాష్ట్ర ఏపిఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ తిరుమలరావు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, రూరల్ వాటర్ సప్లై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి ఆనం మాట్లాడారు. చింతలదేవి పశుగణాభివృద్ధి కేంద్రాన్ని జాతీయస్థాయిలో ఆదర్శ క్షేత్రంగా తయారు చేస్తామన్నారు. 2500 ఎకరాల్లో ఉన్న ఈ క్షేత్రాన్ని అభివృద్ధి చేసి మేలుజాతి పశుసంపదను ఉత్పత్తి చేసి పాడి పరిశ్రమ అభివృద్ధికి చర్యలు తీసుకుంటామన్నారు. 19రకాల జాతుల పశువులు ఈ క్షేత్రంలో సంరక్షణలో ఉన్నాయన్నారు. వీటిని కాపాడుకుటూ దేశీయ పశుజాతుల సంరక్షణ, అభివృద్ధి, పాలు ఉత్పత్తి, ఉత్పాదకత పెంపు, ఉన్నత జన్యు లక్షణాల అభివృద్ధికి వేగంగా చర్యలు తీసుకుంటాం అన్నారు. బ్రీడింగ్ సెంటర్‌కు నీటిసరఫరాపై ప్రత్యేక దృష్టి సాధిస్తామన్నారు. జాతీయస్థాయిలో ఈ బ్రీడింగ్ సెంటర్‌కు మంచి గుర్తింపు తీసుకువచ్చేందుకు పాడి పరిశ్రమ అభివృద్ధి, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందన్నారు. త్వరలోనే ఒకయాక్షన్ ప్లాన్ తయారు చేసి ఈ క్షేత్రం అభివృద్ధికి నిర్ణయం తీసుకోవడం జరురుతుందన్నారు.

## మత్స్యకార భోరోసా కార్యక్రమంలో పాల్గొననున్న సిఎం చంద్రబాబు....

స్థలపరిశీలన చేసిన కావలి ఎమ్మెల్యే



**కావలి, మే 6 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సముద్రవేట నిషేద సమయంలో జీనోపాధి కోల్పోయి మత్స్యకార కుటుంబాలకు అండగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మత్స్యకార భరోసా పథకం కింద అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ఏటా రూ.20వేలు ఆర్తికసాయం అందజేస్తోంది. ఈ పథకం ద్వారా వేలాది మత్స్యకార కుటుంబాలు ఉపశమనం పొందుతున్న నేపథ్యంలో ఈనెల 19వ తేదిన కావలి రూరల్ మండలం తుమ్మలపెంట గ్రామంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హాజరు కావడం పట్ల మత్స్యకారుల్లో ఉత్సాహాన్ని నింపుతోంది. కార్యక్రమ ఏర్పాట్లను సమీక్షించేందుకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లుతో పాటు అన్ని శాఖల అధికారులతో కలసి బుధవారం తుమ్మలపెంట గ్రామాన్ని సందర్శించడం జరిగింది. సభా ప్రాంగణం, పార్కింగ్, తాగునీరు, భద్రత, రవాణా వంటి ఏర్పాట్లను పరిశీలిస్తూ అదికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గంగపుత్రలు సముద్ర వేట నిషేద సమయంలో ఆదాయం లేక ఇబ్బందులు ఎదుర్కొనే మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు మత్స్యకార భరోసా పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 19న సిఎం స్వయంగా విచ్చేసి మత్స్యకారులతో ముఖాముఖి మాట్లాడి వారి సమస్యలను తెలుసుకుంటారని తెలిపారు. సిఎం రాక తుమ్మలపెంట గ్రామానికి గౌరవకారణమని తెలిపారు. ఈ కార్యక్రమానికి అందరూ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కావలి ఆర్డీఓ ఎలీషా, డిఎస్‌పి వివి.రమణకుమార్, తహశీల్దార్ శ్రావన్‌కుమార్, రూరల్ మండల టిడిపి అద్యక్షులు ఆవుల రామక్రిష్ణ అధికారులు, ప్రజాప్రతినిధులు, మత్స్యకార సంఘాలు నాయకులు పాల్గొన్నారు.

## జిల్లాలో వేగంగా జలధార పనులు

- చెరువులు, కాలువల మరమ్మతులతో పంటలకు సాఫీగా సాగునీరు
- భూగర్భజలాలు పెంచడమే లక్ష్యంగా ముమ్మరంగా మట్టిపనులు

**నెల్లూరు కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న జలధార కార్యక్రమం కింద నెల్లూరు జిల్లాలో చెరువులు, కాలువలు, చెక్‌డ్యాంల మరమ్మతులు, భూగర్భజలాలు పెంచేందుకు అవసరమైన మట్టి పనుల పునరుద్ధరణ వేగవంతంగా కొనసాగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచి, భూగర్భ జలాల స్థాయిని మెరుగుపరిచి ప్రకృతి ప్రసాదించిన ప్రతి నీటిబొట్టును భద్రపరచుకోవడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఆదేశాల మేరకు అధికారులు సమగ్ర చర్యలు చేపడుతున్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 1,777 పనులకు ఆమోదం లభించగా, వాటిలో 1,246 పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఈ పనుల కోసం సుమారు 58.05 కోట్ల నిధులను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. నీటి వనరులను భద్రపరచుకునేందుకు గ్రామాల్లో చేపట్టిన ప్రతి పనిని కూడా 100 రోజుల ప్రత్యేక కార్యాచరణతో పూర్తి చేసేందుకు జిల్లా నీటి యాజమన్య సంస్థ, పంచాయతీ అధికారులు స్థానిక రైతాంగాం సమన్వయంతో పనిచేస్తున్నారు. గతనెల 6వ తేదీన జిల్లాలోని ఆత్మకూరు నియోజకవర్గం సంగంలో జలధార పనులను రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి లాంఛనంగా ప్రారంభించగా, ఆయా నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు రైతులతో కలిసి ప్రారంభించారు. జలధార కార్యక్రమంలో పూర్తిగా స్థానిక రైతాంగాన్ని భాగస్వామ్యం చేయాలనే లక్ష్యంతో గ్రామాల్లో మట్టిపనులను కూడా స్థానిక రైతాంగానికి కేటాయించి వారి సూచనల మేరకు పనులు చేపడుతుండడం పట్ల రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో జరుగుతున్న జలధార పనుల్లో విభాగాల వారీగా చూస్తే కాలువల అభివృద్ధి పనులు అధికంగా ఉండగా, 1,267 పనుల్లో 889 పనులు కొనసాగుతున్నాయి. చెరువులు, సాంప్రదాయ నీటి వనరులకు సంబంధించి 430 పనుల్లో 287 పనులు ప్రగతిలో ఉన్నాయి. నీటి సంరక్షణకు సంబంధించిన 70 పనుల్లో 63 పనులు అమలవుతుండగా, ఫారం పాండ్లు, ఫిష్ పాండ్ల పునరుద్ధరణ పనులు కూడా చేపడుతున్నారు. ఈ పనుల ద్వారా చెరువుల పూడిక తొలగింపు, కాలువల శుభ్రపరచడం, నీటి ప్రవాహ మార్గాల పునరుద్ధరణ జరుగుతోంది. ఈ పనులన్నీ పూర్తయితే వర్షపు నీరు నిల్వ అయ్యే సామర్థం పెరిగి, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతోంది. చెరువుల నుంచి తీసిన పూడికను పొలాల్లో వినియోగించడం వల్ల భూసారం పెరుగుతుండగా, రైతులకు నీటి లభ్యత మెరుగుపడి పంటల స్థిరత్వం పెరుగుతోంది. జలదార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులు బలోపేతం అవుతుండటంతో జిల్లాలో వ్యవసాయ రంగానికి దీర్ఘకాలికంగా లాభాలు చేకూరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడమే జలధార లక్ష్యం : కలెక్టర్



జలధార కార్యక్రమం ద్వారా గ్రామీణ నీటి వనరులను పునరుద్ధరించడం మాత్రమే కాకుండా, రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు అందించేలా పనులు చేపడుతున్నాం. అన్ని పనులను సమయానికి పూర్తి చేసి, ప్రతి గ్రామంలో లభ్యమయ్యే ప్రతి నీటిబొట్టును కాపాడుకోవడం. నీటి భద్రత కల్పించడమే లక్ష్యమని కలెక్టర్ హిమాన్షు శుక్ల తెలిపారు. జిల్లాలో జలదార పనులు వేగవంతంగా కొనసాగుతున్న నేపథ్యంలో, రాబోయే కాలంలో నీటి వనరుల స్థిరీకరణతో పాటు వ్యవసాయోత్పత్తి పెరుగుదలకు ఇది బలమైన ఆధారంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

### లబ్ధిదారుల అభిప్రాయాలు

**జలధార పనులతో పంటలకు మేలు వెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీ**

నా పేరు వెంకటేశ్వర్లు, నాగులవరం పంచాయతీ. నాగలివరం కల్చుట్టు కాంట్రా సేనయ్య కాలువలో ఉపాధి హామీ పథకం, జలహారతి కార్యక్రమాల ద్వారా చేపట్టిన పనుల వల్ల పంట పొలాలకు, చెరువులకు నీరు సక్రమంగా చేరుతోంది. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పనులు సజావుగా జరుగుతున్నాయి. ఈ పనుల ద్వారా పంట పొలాలు సస్యశ్యామలంగా మారుతున్నాయి. ఇందుకు సంబంధిత అధికారులకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

**మెట్ట ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరుగుతాయి .. మల్లిక, డీసిపల్లి గ్రామం**

నా పేరు మల్లిక. మాది డీసిపల్లి గ్రామం, మర్రిపాడు మండలం, నెల్లూరు జిల్లా. మాది మెట్ట ప్రాంతం. ఎటువంటి నీటి వసతి లేదు. గ్రామానికి జలధార పథకం కింద పూడికతీత, చెక్ డ్యాం పనులు, ఇతర పనులు మంజూరు అయ్యాయి. ఇవి మాకు ఎంతో ఉపయోగకరంగా మారాయి. వర్షపు నీటిని చెరువుల్లో, కాలువల్లో భద్రపరచుకునేందుకు ఈ పథకం ద్వారా పూడికతీత పనులు జరుగుతున్నాయి. దీంతో మా ప్రాంతంలో భూగర్భ జలాలు బాగా పెరిగి నీటి కొరత తగ్గుతుంది. ఈ అవకాశం కల్పించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్‌కు మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

## రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్‌కి ఘన స్వాగతం పలికిన నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్






**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త -వైద్యం** బుధవారం నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ రివ్యూ మీటింగ్‌కి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకి నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి, గ్రంధాలయ ఉద్యోగస్తులు, రీడర్స్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రివ్యూ మీటింగ్‌లో పాల్గొని గ్రంధాలయ సిబ్బంది గ్రంధాలయ అభివృద్ధి కోసం పని చేయాలని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రంధాలయ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రాష్ట్ర కేంద్ర గ్రంధాలయాన్ని అమరావతిలో 10 ఎకరాలలో 150 కోట్లతో డిజిటలైజేషన్‌తో కూడిన గ్రంధాలయాన్ని నిర్మించబోతున్నామని, అదే విధంగా నెల్లూరు జిల్లా కేంద్ర గ్రంధాలయం నూతన భవనం కొద్దిపాటి పని మాత్రమే జరిగి అసంపూర్తిగా ఆగిపోయి ఉంది. దానిని పూర్తి చేసి నూతన భవనాన్ని ప్రారంబించే విధంగా జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మేకపాటి శాంతికుమారి కృషి చేస్తున్నారని, నా వంతు సహకారం కూడా అందించి జిల్లా మంత్రి పొంగూరు నారాయణతో మాట్లాడి జిల్లా కేంద్ర గ్రంధాలయం నూతన భవనం పూర్తయ్యే విధంగా చేస్తామని, నెల్లూలు జిల్లా గ్రంధాలయ అభివృద్ధికి మా చైర్‌పర్సన్ కృషి చేస్తున్నారని, పాఠకులకు కావాల్సిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. అదే విధంగా ఈనెల 27, 28,29వ తేదీల్లో నెల్లూరు జిల్లాలో మహానాడు జరగబోతుందని, ఈ మహానాడును ఈ జిల్లా ప్రజా ప్రతినిధులు అంగరంగ వైభవంగా నిర్వహించే విధంగా పని చేస్తున్నారని,మహానాడు భూమి పూజ కార్యక్రమం ఈ రోజు జరిగిందని, ఈ కార్యక్రమంలో పాల్గొని ఇక్కడికి రావడం జరిగిందని తెలియజేశారు. అదే విధంగా నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్‌పర్సన్ మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ ఈ రోజు నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ రివ్యూ మీటింగ్‌కి విచ్చేసిన గోనుగుంట్ల కోటేశ్వరరావుతో జిల్లాలో ఉన్న గ్రంధాలయ సమస్యలు గురించి , సెస్ అమౌంట్ గురించి, గ్రంధాలయ అభివృద్ధికి చేయాల్సినటువంటి కార్యక్రమాల గురించి చర్చించడం జరిగిందని, కష్టపడే తత్వం ఉన్నటువంటి వ్యక్తి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు సారధ్యంలో పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని, అదే విధంగా నెల్లూరు జిల్లాలో ఉన్నటువంటి ప్రతి గ్రంధాలయాన్ని వాడుకలోకి తీసుకొనివచ్చి ప్రజలకు గ్రంధాలయ సేవలను అందుబాటులోకి తెస్తామని, అదే విధంగా గ్రంధాలయ ఉద్యోగస్తులు సమస్యల గురించి కూడా చర్చించడం జరిగిందని, అదే విధంగా జిల్లాలోని ప్రజా ప్రతినిధుల అందరి సహకారంతో నెల్లూరు జిల్లా గ్రంధాలయ సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని, అభివృద్ధిలో భాగమే ఈ రోజు రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ సెక్రటరీ కుమార్ రాజా, గ్రంధాలయ సంస్థ సిబ్బంది, రీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరి మండల పరిపాలన అధికారిగా గోపినాథ్‌రావు



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి మండల పరిషత్ కార్యాలయ పరిపాలన అధికారి పి.గోపినాథ్ రావు బాధ్యతలు స్వీకరించారు. ఈయన కలిగిరి మండల పరిషత్ కార్యాలయం నుంచి పదోన్నతిపై ఉదయగిరి పరిపాలన అధికారిగా బాధ్యతలు చేపట్టినట్లు ఇన్‌చార్జి ఎంపీడీవో ఎస్.మోహన్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యాలయ పని నిమిత్తం వచ్చే ప్రతి ఒక్కరూ తమ సమస్యలను తెలియపరిచినచో పరిష్కారం చేపట్టామన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. ఈయన గతంలో ఉదయగిరిలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఉదయగిరి ప్రజల సమస్యలు భాగా తెలుసు అన్నారు. పై అధికారులకు తెలిపి సమస్యలు పరిష్కారం మార్గం చూపుతామన్నారు.

## కిశోరి బాలికల్లో స్వీయ అవగాహన అవసరం



**కోవూరు, మే6 ప్రభాతవార్త :** కిశోర బాల బాలికలు పూర్తి స్థాయిలో స్వీయ అవగాహన ఉంటేనే వారి భవిష్యత్తు మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని ఐసీడీఎస్ సీడీపీవో టి. శారద అన్నారు. కోవూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో బుధవారం కోవూరు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు కిశోరి బాలికలకు స్వీయ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కిశోరి బాలికలు పౌష్టికాహార పాళ్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తప్పక తీసుకోవాలన్నారు. బయట షాపుల్లో దొరికే చిరు తిండిలను తినడం మంచిది కాదన్నారు. వీటి వలన అనారోగ్య సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అదేవిధంగా బాల్య వివాహాలపై ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త వారి వారి పరిధిలో తల్లిదండ్రులకు అవగాహన పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. పూర్వ ప్రాథమిక విద్యార్థులకు విద్యాబుద్ధులు అందిస్తున్న అంగన్‌వాడీ కేంద్రాలను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకునేలా తల్లులు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా రక్తహీనత, రుతు క్రమ పరిశుభ్రత తదితర అంశాలపై కిశోరి బాలికల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌లు ఉమా, సుమిత్ర, నిర్మల, తదితరులు ఉన్నారు.

## గ్రంథ పఠనం వలన ఎంతో ఉపయోగకరం




**కోవూరు, మే6 ప్రభాతవార్త :** కోవూరులోని పచ్చిపాల శంకర్‌రెడ్డి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా బుధవారం చిన్నా రులకు లైబ్రేరియన్ సురేంద్రరెడ్డి గ్రంథాలయ ఆవశ్యకత తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రతి చిన్నారి ఈ వేసవి కాలాన్ని ఎండలో తిరిగి ఆరోగ్యాన్ని ఇబ్బందులపాలు చేయకుండా ఈ విజ్ఞాన శిబిరంలో పెద్దలు చెప్పే అంశాలను ఆకళింపు చేసుకుని గ్రంథ పఠనంను ప్రతి రోజూ చేపట్టేలా దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా సీనియర్ పాఠకులు సత్యనారాయణ, ఉపాధ్యాయులు రంగారెడ్డిలు పలు విషయాలపై చిన్నారులకు అవగాహన కల్పించారు.

## వైభవంగా ఏకాంత సేవ





**కోవూరు, మే 6 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రాత: కాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చ కులు శ్రీకాంతాచార్యుల ఆధ్వర్యంలో అభిషేక పూజలను సాంప్రదాయబద్దంగా నిర్వహించారు .అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి వారికి ఏకాంత సేవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా దివంగత ఆదెమ్మ నిర్ధిష్ట ధర్మాదాయం నుంచి దేవస్థానం వ్యవహరించారు. ప్రసాద వితరణ కార్యక్రమాన్ని కోవూరు ఆర్యవైశ్య సంఘం వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త కాటంరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ సీడీసీ ఛైర్మన్ జక్కంరెడ్డి కృష్ణారెడ్డి, శ్రీమతి లక్ష్మి దంపతులు, రుత్వికులు రాఘవాచార్యులు, నాగేశ్వరరావు, భక్తులు ఉన్నారు.

## వైభవంగా అభిషేక పూజలు



**కోవూరు, మే6 ప్రభాతవార్త :** కోవూరులో వెలసి ఉన్న శ్రీ దక్షిణాముఖ వీరాంజనేయ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం ప్రాత:కాలమునే స్వామి వారికి ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజాచార్యుల ఆధ్వర్యంలో పంచామృతాభిషేకం, సుప్రభాత సేవ, సహస్రనామార్చన కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం స్వామివారికి పల్లకిసేవ,పూలంగి సేవ, ఊంజల్ సేవ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా మద్దూరు శ్రీనివాసులు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ప్రసాద వితరణ కార్యక్రమానికి ఉభయకర్తలుగా చిన్నపరెడ్డి శ్రీనివాసులురెడ్డి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్య స్వామి, నందకిషోర్ స్వామి, ఫణీంద్ర స్వామి, భక్తులు ఉన్నారు.

## కూరగాయల మార్కెట్ ప్రారంభం అయింది

### బుచ్చి నగర ప్రజలు సద్వినియోగం చేసుకోండి : కమీషనర్



**బుచ్చి మే 6 ప్రభాతవార్త :** ఇటీవల కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రారంభించిన కూరగాయలమార్కెట్ బుదవారం నుండి పూర్తి స్థాయిలో ప్రారంభం అయిందని నగర కమీషనర్ చిన్నబాబు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఇకపైన కూరగాయాల దుకాణాలు నగరంలో ఎక్కడ ఉండవని అన్ని మార్కెట్ సముదాయంలోనే ఉంటాయని చెప్పారు . ప్రజలదరు ఒకే చోట కూరగాయాలు తీసుకోవచ్చునని అన్నారు. రోడ్లపైన కూరగాయల దుకాణాలు వుండవని అన్నారు. ప్రజలందరు కూర గాయల మార్కెట్‌ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## నిడుముసలి మహాలక్ష్మమ్మ ఆలయంలో శాంతి హోమం



**ఇందుకూరుపేట, మే 6, ప్రభాతవార్త :** ఇందుకూ రుపేట మండలం నిడుముసలి గ్రామంలో వెలసియున్న శ్రీ మహాలక్ష్మమ్మ అమ్మ వారి ఆలయంలో బుధవారం శాంతి హోమం కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. గ్రామ స్తుల క్షేమం కోసం, లోక కళ్యాణం కోసం నిర్వహి ంచిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. నిర్వాహ కులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. ఈ విశేష హోమ కార్యక్రమం మాములూరు శ్రీనివాసులురెడ్డి, మాములూరు అనురాధ దంపతుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించబడింది. ఉదయం నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య యజ్ఞవాటికలో హోమం నిర్వహించి, పూర్ణాహుతితో కార్యక్రమాన్ని ముగించారు. అమ్మవారి దర్శనం కోసం నిడుముసలి గ్రామంతో పాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఆలయ ప్రాంగణం మొత్తం భక్తి నినాదాలతో మార్మోగింది. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారు. కార్యక్రమం అనంతరం విచ్చేసిన భక్తులందరికి తీర్థ ప్రసాదాలు అందజేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి కృపాకటాక్షాలు అందరిపై ఉండాలనే సంకల్పంతో ఈ శాంతి హోమం నిర్వహించినట్లు తెలిపారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

## 25ఏళ్ల తర్వాత ఒక్కటైన స్నేహబంధం

### – గురువులను ఘనంగా సత్కరించిన పూర్వ విద్యార్థులు
### – పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ఇందుకూరుపేట,మే 6, ప్రభాతవార్త :** పల్లిపాడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పాతికేళ్లక్రితం (1999-2000 విద్యా సంవత్సరం) పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు రజతోత్సవ పూర్వ విద్యార్థుల సమ్మేళంన పేరుతో ఒక్క చోట చేరారు. ఈ అపురూప కలయికతో పాఠశాల ప్రాంగణం భావోద్వేభరిత దృశ్యాలకు వేదికైంది. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను పూర్వ విద్యార్థులు వేదికపైకి సాదరంగా ఆహ్వానించి, శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందించి ఘనంగా సత్కరించారు. తమ ఉన్నతికి కారణమైన గురువుల పాదాలకు నమస్కరించి, వారి ఆశీస్సులు అందుకున్నారు. గురువులు కూడా తమ పాత విద్యార్థులను పేరు పేరునా పలకరించి వారి ప్రస్తుత ఉన్నత స్థానాలను చూసి ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం పూర్వ విద్యార్థులందరూ తమ పాఠశాల నాటి మధుర స్మృతులను, అల్లరి చేష్టలను నెమరువేసుకున్నారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ, తమ కుటుంబ, వృత్తిపరమైన వివరాలను పంచుకున్నారు. పాతికేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు మాట్లాడుతూ 25 ఏళ్ల తర్వాత కూడా మమ్మల్ని గుర్తుంచుకుని, ఇంత ఘనంగా సత్కరించడం మా జీవితంలో మరిచిపోలేని అనుభూతి, మా విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడడం మాకు గర్వకారణం అని అన్నారు. ఈ పూర్వ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు, నాటి ఉపాధ్యాయులు, ప్రస్తుత పాఠశాల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బండి వెంకటయ్య మృతికి నివాళి



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-వైద్యం :** నెల్లూరు అర్బన్ హెల్త్ సెంటర్ పడారుపల్లి నందు కమ్యూనిటీ ఆర్గనైజర్‌గా సేవలందిస్తున్న బండి వెంకటయ్య నిన్న అర్ధరాత్రి గుండెపోటుతో మరణించిన సందర్భంగా ఏపీ హంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు, పడారుపల్లి అర్బన్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జే.చక్రవర్తి పార్థివ దేహాన్ని సందర్శించి నివాళులర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ వెంకటయ్య కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. వైద్య, ఆరోగ్య శాఖలో అర్బన్ హెల్త్ సెంటర్స్ పెట్టినప్పుడు నుండి 25 సంవత్సరాలు పైబడి పడారుపల్లిలో కమ్యూనిటీ ఆర్గనైజర్‌గా చాలా గొప్పగా సేవలందిస్తూ వేసవి తీవ్రతలో కూడా ఫీల్డ్ సందర్శించి నిన్నటి రోజు ఆశాడే సమావేశానికి కూడా హాజరై నిన్న రాత్రి తుది శ్వాస విడిచి తిరిగి రాని లోకాలకు వెళ్లిపోవడం బాధాకరమని నేషనల్ హెల్త్ మిషన్ పరిధిలో కన్సాల్డేషన్ విధానంలో 12 వేల జీతంతో రేయింబవళ్లు సేవలు అందించడం జరిగిందని కరోనా టైంలో కోవిడ్ వ్యాధిగ్రస్తులను సకాలంలో ప్రభుత్వ హాస్పిటల్స్‌లో జాయిన్ చేయడం మంచిగా కౌన్సిలింగ్ చేస్తూ ధైర్యం చెబుతూ అనేక మంది ప్రాణాలు కాపాడడం జరిగిందని, ఎంతో గొప్పగాసేవలు అందించిన కమ్యూనిటీ ఆర్గనైజర్ వెంకటయ్య కుటుంబ సభ్యులకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని ఏపీహంస జిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు సాయి తేజ, వైద్య సిబ్బంది, ఆశా వాలంటీర్లు పాల్గొన్నారు.

## జె.ఎ.సి కార్యవర్గం నెల్లూరు నగర శాఖ ఏకగ్రీవంగా ఎన్నిక




**నెల్లూరు కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా, నెల్లూరు నగర శాఖ యూనిట్ జేఏసి పునర్నిర్మాణం జరిగింది ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల హక్కుల పరిరక్షణే ధ్యేయంగా ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. నెల్లూరు నగర శాఖ యూనిట్ కార్యవర్గాన్ని కింది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది నెల్లూరు జిల్లా,నెల్లూరు నగర శాఖ యూనిట్ జేఏసి పునర్నిర్మాణం రాష్ట్ర రితిది ఛైర్మన్ కామ్రేడ్ ఏ విద్యా సాగర్ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కెఎస్‌ఆర్ ప్రసాద్ సూచనల మేరకు నెల్లూరు జిల్లా జె.ఎ.సి ఛైర్మన్ బండారుపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా జనరల్ సెక్రటరీ సురేంద్ర రెడ్డి వార్ల ఆదేశాల మెరకు నెల్లూరు నగర శాఖ జె.ఎ.సి కార్యవర్గంను ఎకగ్రివంగా ఎన్నుకోవడం జరిగింది. ఛైర్మన్‌గా సిహెచ్ రామకృష్ణారెడ్డి అధ్యక్షుడు, ఏపిఎన్‌జిజిఓస్ నెల్లూరు నగర శాఖ, వైస్ ఛైర్మన్ 1గా జనా వెంకటేశ్వర్లు ఆర్టీసీ నము, వైస్ ఛైర్మన్ 2గా యం సి అచ్చుయ్య (యుటిఎఫ్), వైస్ ఛైర్మన్ 3గా సాయిరాం ఏవో ఆర్‌టీఏ, శాఖ, కార్యదర్శిగా, సిహెచ్ కృష్ణ రెడ్డి ఏపిటిఎఫ్ - 1938, సంయుక్త కార్యదర్శి1గా పి. సుమన్, సంయుక్త కార్యదర్శి 2 గా లక్ష్మి నారాయణ పెన్సనర్ అస్సోసియేషన్, సంయుక్త కార్యదర్శి 3గా కూట హాజరత్, కోశాధికారిగా కృష్ణ కుమార్ (ఇరిగేషన్ ) ఏపిఎన్‌జిజిఓ నెల్లూరు సిటీ వీరితో పాటు మరో ఇరవై రెండు మందిని ఈసీ సభ్యులుగా ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమంను విజయవంతం చేశారు. అలాగే రాష్ట్ర, జిల్లా జేఏసి ఆదేశాలు ప్రకారం ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని తెలిపారు.

## మూడు దశల్లో కట్టుదిట్టమైన భద్రత..

### – మహానాడు బందోబస్తుపై ఐజీ సమీక్ష





**నెల్లూరు క్రైమ్, మే 6, ప్రభాతవార్త:** ఈ నెల 27, 28, 29 తేదీల్లో జిల్లాలో నిర్వహించనున్న టీడీపీ మహానాడు కార్యక్రమానికి సంబంధించి భద్రతా ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీపీ సర్వశ్రేష త్రిపాఠీ బుధవారం సమీక్షించారు. నెల్లూరు జిల్లా ఎస్పీ అజిత వేజెండ్లతో కలిసి ఆయన ఇఫ్కో, కిసాన్ సెజ్ ప్రాంతంలోని సభా వేదిక, పార్కింగ్ జోన్లు, ట్రాఫిక్ అప్రోచ్ పాయింట్లను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సుమారు 3 లక్షల మంది ప్రజలు, 10 వేల వాహనాలు వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో, ఎస్పీ పీపీటీ ద్వారా రూట్ మ్యాప్, భద్రతా ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా ఐజీపీ మాట్లాడుతూ బందోబస్తును మూడు దశల్లో అమలు చేయాలని, సెక్టార్ల వారీగా అధికారులకు బాధ్యతలు అప్పగించాలని ఆదేశించారు. సీసీ టీవీ కెమెరాలు, లైవ్ డ్రోన్ సర్వేలెన్స్ ద్వారా కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం నిఘా ఉంచాలన్నారు. జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం కలగకుండా వాహనాల హోల్డింగ్ పాయింట్లు, డైవర్షన్ రూట్లను ముందస్తుగా సిద్ధం చేయాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు విశ్లేషిస్తూ, అత్యవసర పరిస్థితులకు బ్యాకప్ ప్లాన్ సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. విధుల్లో ఉండే పోలీస్ సిబ్బందికి భోజన, వసతి సౌకర్యాల్లో ఎటువంటి లోటు రానీయకూడదన్నారు. ఈ సమీక్షా సమావేశంలో అదనపు ఎస్పీ సిహెచ్ సౌజన్య, టౌన్ ఏఎస్పీ దీక్ష, డీఎస్పీలు ధీరజ్, శ్రీనివాసరావు, రమణ కుమార్ ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## నిబంధనలు అతిక్రమించొద్దు.. ఎస్సై



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని ఆటో వాహనాలు నడిపి డ్రైవర్లు నిబంధనలు అతిక్రమించకూడదని ఉదయగిరి ఎస్సై బి.మహేంద్ర తెలిపారు. బుధవారం ఆయన పట్టణంలోని ఆటో డ్రైవర్లతో మాట్లాడుతూ అలాగే వాహనాలు నడిపే ప్రజలతో మమేకమై మాట్లాడుతూ అధిక లోడుతో వాహనాలు నడపవద్దని పెద్ద సౌండ్ లతో స్పీకర్లు ఏర్పాటు చేయవద్దని, ఎల్ఈడీ లైట్లు తొలగించాలని సూచించారు. అలాగే ద్విచక్రవాహనాలు నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని అలాగే బండికి సంబంధించిన అన్ని కాగితాలు సమానంగా ఉండాలని ఆయన అన్నారు. ద్విచక్ర వాహనం నడిపేవారు, అలాగే మూడు చక్రాల బండ్లు నడిపేవారు కానీ వాహనం నడిపేటప్పుడు వెనుకముందు సైడు చూసుకొని పోవాలని ఆయన అన్నారు. ఎవరైనా అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## జిల్లాలో గాడిలో పడ్డ పీజీఆర్ఎస్ వ్యవస్థ

### – డీఆర్వో పర్యవేక్షణలో ముందుకు సాగుతున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కారం – డీఆర్వో స్వయంగా క్రమం తప్పకుండా టెలీకాన్ఫరెన్స్‌లు – డీఆర్వోఎన్ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, మే 6, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లాలో ఒకప్పుడు మొండి బకాయిల్లా పేరుకుపోయిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక అర్జీలు ఇప్పుడు నిర్ణయించిన కాలవ్యవధిలో పరిష్కరించబడుతున్నాయి. జిల్లా రెవెన్యూ అధికారి ,ఎన్ విజయ్ కుమార్ నోడల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన కేవలం నెల రోజుల్లోనే, గజిబిజిగా ఉన్న వ్యవస్థను ప్రక్షాళన చేసి ఒక క్రమపద్ధతిలోకి తీసుకువచ్చారు. దీని ఫలితంగా, గతంలో రోజుకు 50కి పైగా ఉండే బియాండ్ ఎస్ఎల్ఏ కేసులు ఇప్పుడు సింగిల్ డిజిట్‌కు పరిమితమయ్యాయి. వ్యవస్థను గాడిలో పెట్టేందుకు డీఆర్వో అనుసరించిన త్రీటైర్ మానిటరింగ్ విధానం అద్భుతమైన ఫలితాలను ఇస్తోంది. కేవలం గడువు దాటిన కేసులనే కాకుండా, ఫిర్యాదు అందిన నిమిషం నుండే నిఘా ఉంచేలా ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు 24,48,72 గంటల వ్యవధిలో ఉన్న పెండింగ్ ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, అవి బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండానే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి గ్రీవెన్స్‌పై సంబంధిత అధికారులతో డీఆర్వో స్వయంగా క్రమం తప్పకుండా టెలీకాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తున్నారు. దీనివల్ల క్షేత్రస్థాయి అధికారుల్లో జాప్యం చేసే ధోరణి తగ్గి, పనితీరు మెరుగుపడింది.– **పిజిఆర్ఎస్ ఆడిట్‌లో అలసత్వం:** సమస్యలు పరిష్కరించబడటం లేదని అర్జీదారులు మరలా మరలా అర్జీలు ఇవ్వడానికి కలెక్టరేట్ కి ప్రతి సోమవారం వస్తున్న విషయం తెలిసిందే. ముగించిన ప్రతి అర్జీని ఆడిట్ చేయడానికి ఏర్పరిచిన ఆడిట్ విభాగం అంచనాలకు మేర పని చేయటం లేదని సమాచారం. 20 మంది పనిచేస్తున్న ఆడిట్ విభాగం మీద దృష్టి సారిస్తే అర్జీదారుల సమస్యలు పరిష్కరించడంలో జాప్యం ఎక్కడ జరుగుతుందో తెలుసుకొని అర్జీదారుల సమస్యలు పరిష్కరించడం వీలవుతుంది. డిఆర్ఓ ఆడిట్ విభాగం ప్రక్షాళన దిశగా చర్యలు తీసుకుంటే మన జిల్లా రాష్ట్రంలో ముందు వరుసలో నిలబడుతుంది.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, మే6,ప్రభాతవార్త:** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి 0క్యూసెక్కుల వంతున వరద ప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎంసిలు కాగా ప్రస్తుతం జలాశయం లో 56.669టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 0, ఎన్ఎఫ్‌సికి 50, పెన్నా డెల్టా 5000 క్యూసెక్కు ల వంతున నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం97.502 మీటర్ల మేర నీటిమట్టం నమోదైందని జలాశయం అధికారులు తెలిపారు.

## టోల్‌గేట్ దగ్గర ఆగిపోయిన బస్సు



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** ఉదయగిరి ఆర్టీసీ డిపో నుంచి బద్వేలు వెళ్లే పల్లె వెలుగు బస్సు బుధవారం ఫాస్ట్ ట్యాగ్ పనిచేయక బ్రాహ్మణపల్లి టోల్‌గేట్ దగ్గర అరగంట పాటు నిలిచిపోయింది. దీని వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందికి లోనయ్యారు. అసహనం వ్యక్తం చేశారు. బస్సులో సామర్థ్యానికి మించి ప్రయా ణికులు ఉండడం వల్ల ఊపిరి ఆడని పరిస్థితి నెలకొంది. ఆ సమయంలో బస్సులు ఏమి లేకపోవడంతో 50 మంది కూర్చోవాల్సిన ఆర్టీసీ బస్సులో వందమందికి పైగా ప్రయాణం చేయాల్సి వచ్చింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

## మెట్టుకూరు ఆధ్వర్యంలో ధర్నాకు తరలివెళ్ళిన వైఎస్ఆర్ టిఏ



**అనంతసాగరం,మే6,ప్రభాతవార్త:** వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యక్షుడు మెట్టుకూరు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ టిఏ మండల నాయకులు బుధవారం విజయవాడలో నిర్వహించే మహా ధర్నాకు భారీగా తరలివెళ్ళారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్‌సి, డిఎ , ఇతర విషయాల్లో ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ధర్నా జరిగింది . రాష్ట్రంలో నలుమూలల నుంచి వైఎస్ఆర్ టిఏ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం నాయకులు, ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.దానియల్, అనంతసాగరం మండల వైఎస్ఆర్ టిఏ అధ్యక్షులు ఎం.ఆదిశేషయ్య, వైఎస్ఆర్‌సిపి నియోజకవర్గ పెన్షన్ విభాగ నాయకులు ఎ.బుడ్డయ్య పాల్గొన్నారు.

## పూర్తిగా నేలకర్చుకుపోయిన వరిపంట



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** ఒక్క సారిగా ఉన్నట్టుండి ఈదురుగాలులు, వడగాలులతో విరుసుకు పడిన అకాల వర్షం రైతుల పాలిట పెనుశాపమైంది. రబీ సీజన్ చివరి దశలో ఇంకో నాలుగైదు రోజులలో కోత కోయాల్సిన వరి పైరు అకాల వర్షం దెబ్బకు పూర్తిగా నేల కరుచుకుపోవడంతో ఆరుగాలం కష్టపడడమే కాకుండా వేలకు వేలు పెట్టుబడులు పెట్టిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. మంగళవారం నాడు కురిసిన ఈ అకాల వర్షం ప్రభావంతో గండిపాలెం ప్రాజెక్టు పరిధిలోని వందలాది ఎకరాల వరిపైరు, మినుము, పంట దెబ్బతినగా మండలంలోని చాలా గ్రామాలలో కూడా నోటి కాడికి వచ్చిన ధాన్యం నీట మునిగి నేలపాలైంది. బలంగా వీచిన ఈదురు గాలుల ప్రభావంతో విద్యుత్ స్తంభాలు నేలకొరిగి కరెంటుకు అంతరాయం ఏర్పడింది. వ్యవసాయం గిట్టుబాటు కాక పెట్టిన పెట్టుబడులు అన్నా వస్తాయిలే అనుకుంటున్న రైతన్నల ఆశలపై ఈదురు గాలులు, వడగాలులతో విరుసుకుపడిన అకాల వర్షం రైతులను నడ్డి విరిసింది. వేలకు వేలు పెట్టుబడులు పెట్టి అప్పులు పాలై ఉన్నామని అధికారులు, ప్రభుత్వం దెబ్బతిన్న పైర్లను పరిశీలించి జరిగిన నష్టాన్ని అంచనా వేసి తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని రైతులు వేడుకుంటున్నారు.

## కండలేరులో 43.09 టీయంసీల నీటిమట్టం



**కండలేరుడ్యాం(రాపూరు),మే6ప్రభాతవార్త :** మండలంలోని కండలేరు జళాశయంలో బుదవారం ఉదయానికి 43.09 టీయంసీల నీటిమట్టం నమోదు అయినట్లు కండలేరు ఎఇ అనీల్ కుమార్ తెలిపారు. జళాశయం నుండి లో లెవల్ స్లూయిస్ ద్వారా 60 క్యూసెక్కులు, హై లెవల్ కెనాల్ ద్వారా 50 క్యూసెక్కులు,కండలేరు హెడ్ రెగ్యులేటం ద్వారా 430 క్యూసెక్కుల చొప్పున మొత్తం 530 క్యూసెక్కుల నీరు అవుట్ ఫ్లోగా వెలుతున్నట్లు ఆయన తెలిపారు.

## వడదెబ్బ రక్షణకు ఓఆర్ఎస్ శ్రేయస్కరం



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** ఉదయగిరి మండల పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి వడదెడ్డ నుంచి రక్షణ పొందే విధంగా వైద్య ఆరోగ్యశాఖ ఉచితంగా సరఫరా చేస్తున్న ఓఆర్ఎస్ ప్యాకెట్లను లీటర్ నీటిలో కలుపుకొని సేవిస్తే చాలా శ్రేయస్కరం అని గండిపాలెం మండల ప్రాధమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం.శివకల్పన అన్నారు. ఆమె ఈస ందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు తీవ్రత అధికంగా ఉన్నందు వల్ల వైద్య ఆరోగ్యశాఖ సూచనలను ప్రతి ఒక్కరూ మంచినీరు ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు ఎండ వేడిమికి అధిక మోతాదులు తీసుకోకుండా చల్లటి పానీయాలను తీసుకోవాలని తెలిపారు.

## ఉదయగిరిలో చెత్త సేకరణ కార్యక్రమం



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలో స్వచ్ఛ పథం కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయగిరి మేజర్ పంచాయతీ పరిధిలో చెత్త సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సిబ్బంది పట్టణ ప్రధాన వీధుల్లో చెత్త సేకరణ చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి బుధవారం స్వచ్ఛ పథకం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ వారి నివాసంలోని చెత్తను పంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డికి ధన్యవాదాలు

### బుచ్చి కమిషనర్‌ను సన్మానించిన మార్కెట్ వ్యాపారులు





**బుచ్చి మే 6 ప్రభాతవార్త** అనేక సంవత్సరాలు అస్తవ్యస్తంగా ఉన్న మార్కెట్‌ను అభివృద్ధి చేసి 60 కోట్లు నిర్మాణం చేసి, అన్ని హంగులు ఏర్పాటు చేసిన కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి మార్కెట్ వ్యాపారులు ధన్యవాదాలు తెలిపారు. బుధవారం బయటపెట్టుకొని వున్నదు కాణాలు మార్కెట్‌లో వారికి కేటాయించిన కొట్లలలో పూజులుచేసి వ్యాపారాలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి బుచ్చి కమిషనర్ చిన్నబాబు అతిధిగా పాల్గొని ఆయన స్వహస్తాలతో పూజలు చేశారు. మార్కెట్ వ్యాపారస్తులందరు ఆయనను శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చొరవతో మార్కెట్ సర్వాంగ సుందరంగా తయారు అయిందని అన్నారు. భగవంతుడు దయవల్ల మార్కెట్ వ్యాపారస్తులందరికి బాగా వ్యాపారాలు జరగాలని ఆయన కాంక్షించారు. మార్కెట్‌లోని వ్యాపారస్తుందరు ఐకమత్యంతో వ్యాపారాలు అభివృద్ధి చేసుకోవాలని అన్నారు. ఇకపై రోడ్లపైన కూరగాయల దుకాణాలు ఉండవని అన్ని మార్కెట్‌లోనే దొరుకు తాయని ప్రజలందరు మార్కెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మొట్టమొదట కమిషనర్ చిన్నబాబు కూరగాయాలు కొనుగోలు చేసి వ్యాపారస్తులందర్ని ఆనందింపచేశారు. ఈకార్యక్రమంలో మార్కెట్ వ్యాపారులు, బీర్లరత్నం, పిరాజా, అత్తిపాటి శ్రీనయ్య, అత్తిపాటి సుధాకర్, అచ్చి తిరిపాలు, వి.శ్రీనివాసులు, చాను, ఫణి, ప్రదీప్, బి.రవి, వేణుబాబు, భాషా తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు ప్రగతిపై మంత్రి నారాయణ స్పెషల్ ఫోకస్

**10 కోట్లతో కపాటిపాలెంలో డ్రైన్ల ఆధునీకరణ**
**ఆరు నెలల్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పూర్తి**
**సంగం బ్యారేజీ నుంచి ఇంటింటికీ మంచినీరు జూలై నాటికి లక్ష్యం పూర్తి**
**మంత్రి నారాయణ**
**ఒక్క రూపాయికే డ్రైనేజీ కనెక్షన్**
**దోమలు లేని నగరంగా నెల్లూరును తీర్చిదిద్దుతాం**



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరు నగర అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా 51వడివిజన్ కపాటిపాలెంలో పర్యటించి వీధివీధి తిరుగుతూ డ్రైన్లను, ఇంటింటికీ ఉన్న మంచినీటి కుళాయిలను స్వయంగా పరిశీలించారు. డ్రైన్ల ఆధునీకరణకోసం 10 కోట్ల రూపాయలు కేటాయించడంతో స్థానిక ప్రజలు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. పర్యటనలో సామాన్యుడిలా రోడ్డు పక్కన ఉన్న మహిళ టిఫిన్ సెంటర్‌లో వడలు తిని అందరినీ ఆశ్చర్యపరిచారు. **ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ** కార్పొరేషన్ పరిధిలో అభివృద్ధి పనులుశరవేగంగా జరుగుతున్నాయని, 550 కోట్లతో చేపట్టిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీపనులను గత ప్రభుత్వం నిలిపివేసిందన్నారు. ఇప్పుడు మరో కోట్ల రూపాయలతో మళ్ళీ ప్రారంభించామని తెలిపారు. ఆరు నెలల్లో ఈ పనులుపూర్తి చేస్తామన్నారు. జూలై కల్లా అమృత్ స్కీమ్ ద్వారా సంగం బ్యారేజీనుండి ప్రతి ఇంటికీ మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు. కేవలం ఒక్క రూపాయికే డ్రైనేజీ కనెక్షన్ ఇస్తున్నామని, ప్రజల సహకారంతో నెల్లూరును దోమలులేని సుందర నగరంగా తీర్చిదిద్దుతామనిపేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో మేయర్ దేవరకొండ సుజాత అశోక్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పిటిసి విజేతా రెడ్డి, నగర మహిళా అధ్యక్షు రాలు కపిర రేవతి, మాజీ కార్పొరేటర్ దార జయ రాజు, క్లస్టర్ మిదురి ప్రశాంత్, కోక్లస్టర్ ఇక్బాల్, కమటంప్రశాంత్, ప్రెసిడెంట్ వైస్‌ప్రెసిడెంట్ కుందబాలకృష్ణ, జనరల్ సెక్రటరీకుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీరాజేష్, అశోక్, స్థానిక టిడిపి జనసేన బిజెపి ముఖ్యనాయకులు పాల్గొన్నారు

## మత్స్యకారులకు టిడిపి అండ : ఎమ్మెల్యే






**కోట, మే 6 ప్రభాతవార్త** మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా నిలుస్తుందని గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ అన్నారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని గోవిందపల్లిపట్టపుపాళెంలో గ్రామంలో మత్స్య కారులకు వలలు, ఇంజన్లు, బోట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఎన్నికల మేనిఫెస్టోను ఇప్పటికే 90 శాతం పూర్తి చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చినట్లు తెలిపారు. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఒక్కొక్కరికి రూ.20 వేలు మత్స్యకార భృతిని కూడా ఈ నెలాఖరు లోగా అందజేస్తామన్నారు. తహశీల్దార్ కె.జయ జయరావు, ఎంపిడిఓ దిలీప్ కుమార్, ఎఫ్‌డిఓ రెడ్డినాయక్, మండల వ్యవసాయాధికారి, ఎం.సు చ్చేంద్ర ప్రసాద్, గృహ నిర్మాణ శాఖ ఎఇ, భాస్కర్‌రావు, ఎంఇఓ డి.మస్తానయ్య, పిఆర్.ఎఇ .కిరణ్ నీటిపారుదలశాఖ ఎపిఎం అనిల, ఎం.ము నిరత్నం, ముత్యాలమ్మ ఆలయ కమిటీ ఛైర్మన్ చిల్లకూరు దశర థరామిరెడ్డి, టిడిపి జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ జలీల్ అహ్మద్, కోట మండల టిడిపి అధ్యక్షుడు పలగాటి భాస్కర్‌రెడ్డి, ఎఎంసి చైర్మెన్, ప్రమీల, పురోషోత్తమ్‌రెడ్డి, కె.మధుయాదవ్, నెల్లూరు మోహన్‌రెడ్డి, సర్వోత్తమ్‌రెడ్డి, బి.రఘు, పల్లిమల్లు వెంక టకృష్ణారెడ్డి గూడూరు నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు చెం గల్‌రావు, కోట మండల టిడిపి యూత్ అధ్యక్షుడు చల్లా సురేష్, పాదర్తి కోటేశ్వరరెడ్డి, మైనార్టీ సెల్ అధ్య క్షులు మస్తాన్‌భాష, మండల ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, మండల ఎసీ సెల్ అధ్యక్షులు మురళి, ఎంపిటిసీలు షంషద్దీన్, సురే ష్, పోలమ్మ, తదితరులు పాల్గొన్నారు. అంతకముందు పట్టపాళెంలో చిల్లకూరు దశరాధరామిరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సునిల్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారుతప్పట్లు తాళాలు బాణా సంచా వేడకల మధ్య పూలవర్షం కురిపించారు. అయితే ఎమ్మెల్యే సునీల్ కుమార్ సాయంత్రం నాలుగు గంటలకు పట్టపుపాళెం గ్రామానికి చెరుకుని కార్యక్రమంలో పాల్గొనాల్సి ఉండగా మూడు గంటల పాటు ఆలస్యం రావడంతో అధికారులు గంటల తరబడి నీరిక్షించాల్సిన పరిస్థితి ఎర్పడింది.

## శ్రీమొలక పోలేరమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలి

### - పోర్టు సీఈఓ జగదీష్ పటేల్ వెల్లడి



**ముత్తుకూరు, మే 6, ప్రభాతవార్త** కృష్ణపట్నం గ్రామ దేవత శ్రీ మొలక పోలేరమ్మ ఆశీస్సులు అందరికీ ఉండాలని ఆదానీ కృష్ణపట్నం పోర్టు సీఈవో జగదీష్ పటేల్ అన్నారు. జాతరలో భాగంగా అమ్మవారిని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి బుధవారం దర్శించుకున్నారు. కృష్ణపట్నం గ్రామ దేవత శ్రీ మొలక పోలేరమ్మ జాతరను ఇరవై ఒక్క సంవత్సరాల అనంతరం గ్రామస్తులు ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారని అందులో భాగంగా రెండవ రోజు జాతర మహోత్సవంలో భాగంగా సీఈఓ జగదీష్ పటేల్‌తో పాటు సతీమణి చాందిని పటేల్ అమ్మవారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. సీఈఓ కుటుంబాన్ని ఆలయ కమిటీ గ్రామస్తులు సాగర స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు అమ్మవారి కరుణాకటాక్ష అందరికీ ఉండాలని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ కుమారుడు యాష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**సంగం మే 6 ప్రభాతవార్త** మండల కేంద్రమైన సంగంలో పలు కుటుంబాలను బుధవారం సాయింత్రం ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. సంగం ఎంపిటిసి-2, పట్టెం శ్రీలక్ష్మీ, వైఎస్‌ఆర్‌సిపి నాయకులను వారి నివాసానికి వెళ్ళి మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఓ వివాద ఘటనలో కేసు నమోదు కావడంతో వారిని పరామర్శించి అండగా ఉంటామని అధైర్య పడాల్సిన అవసరం లేదని వారికి ధైర్యం చెప్పారు. సంగంలోని వైఎస్‌ఆర్‌సిపి మండల చేనేత సంఘం అధ్యక్షులు పోలిశెట్టి ఆంజనేయులు తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి నివాసానికి వెళ్లి విక్రమ్‌రెడ్డి ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన తండ్రి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే రిపోర్టర్ సుధాకర్ యాదవ్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు. సుధాకర్ తండ్రి ఇటీవల మృతి చెందడంతో వారిని పరామర్శించారు. సుదాకర్ తండ్రి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకొని ధైర్యం చెప్పారు. ఈకార్యక్రమంలో వైసిపి నాయకులు కంఠాబత్తిన రఘునాదరెడ్డి పలువురు వైసిపి నాయకులు ఉన్నారు.

## దువ్వూరులో జరిగే రాష్ట్ర స్థాయి అంతర్ జిల్లాల బీచ్ కబడీ ఛాంపియన్ షిప్ పోటీలకు సర్వం సిద్ధం



**సంగం మే 6 ప్రభాతవార్త** సంగం మండలం దువ్వూరు గ్రామంలో ఈనెల 7 నుండి 10 వ తేది వరకు జరగనున్న 13 వ అంతర్‌జిల్లాల బీచ్ కబడ్డీ చాంఫియన్ షిప్ పోటీలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కబడీ అసోసియేషన్ సెక్రటరీ సతీష్ తెలిపారు. పోటీలను విజయవంతంగా నిర్వహించేందుకు విస్తృతంగా ఏర్పాట్లు చేపటినట్లు పేర్కున్నారు. ఈ క్రీడల నిర్వహణలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఎంపి వేమి రెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రాజ్య సభ సభ్యులు బీద మస్తాన్ రావు తదితరులు పూర్తి సహకారం అందిస్తున్నారని సతీష్ వెల్లడించారు. క్రీడాకారుల కోసం బోజన వసతి, సౌకర్యాలు, టెంట్ హౌస్‌లు పకడ్బద్దింగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలోనే ప్రత్యేకంగా ఉండేలా ఆధునిక లైటింగ్ సెంటర్ లైటింగ్, చుట్టు ఫ్రేమ్ ల్యాంప్స్, ఏర్పాటు చేయడం ఈ పోటీల ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని తెలిపారు. అలాగే బొల్లినేని హాస్పటల్ యూనిట్ హెడ్ డాక్టర్ ఎం.ఎన్ రోహిణి ప్రియ, నప్రసాద్‌రెడ్డి, ధామస్ బాబు తదితరులు ఆర్దికంగా సహకరించినట్లు ఆయన చెప్పారు. నాలుగు రోజులు పాటు జరిగే ఈ పోటీలను విజయవంతం చేసేందుకు జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సతీష్ కోరారు, సహకరించిన ప్రతి ఒక్కరికి జిల్లా కబడీ అసోసియేషన్ తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు హజరత్‌రెడ్డి, దయాకర్‌గౌడ్, క్రీడాకారులు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తలకు అండగా ఉంటాం :మాజీ ఎమ్మెల్యే మేకపాటి



**ఆత్మకూరు, మే6, ప్రభాతవార్త:** ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో వైఎస్‌ఆర్‌సిపి నాయకులపై అక్రమ కేసులు ,వేధింపులు, దాడులు అధికమయ్యాయని, ప్రతి కార్యకర్తకు వైఎస్ ఆర్‌సిపి అండగా ఉంటుందని ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంఓ భూతగాదాల నేపథ్యంలో టిడిపి నాయకుడు దాడిలో గాయపడిన వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఈగా నరసారెడ్డి, ఈగా లక్ష్మీదేవమ్మ లను , వారి కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా విక్రమ్‌రెడ్డి భూతగాదాలకు సంబంధించిన పూర్తి వివరాలను బాధితవైఎస్‌ఆర్‌సిపి నాయకులను అడిగి తెలుసుకున్నారు. అధైర్యపడాల్సిన అవసరం లేదని, అండగా ఉంటామన్నారు. దాడికి పాల్పడిన వారిపై పోలీసులు చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. ఆయన వెంట వైఎస్‌ఆర్‌సిపి నాయకులు ఉన్నారు.

## జేఈఈ మెయిన్స్‌లో కావలి నారాయణ విద్యార్థుల ప్రభంజనం





**కావలి, మే 6 ప్రభాతవార్త** ఎన్‌టిఏ విడుదల చేసిన జేఈఈ మెయిన్స్ బిఆర్క్‌లో అద్యధిక పర్సంటేజ్ సాధించిన కావలి నారాయణ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులను అభినందించడం జరిగింది. కరవది నందిని 97.97 శాతంతో 1584 ఆల్ ఇండియా ర్యాంకు, గంజం కావ్య దీపిక 97.04 శాతంతో 2054 ఆల్ ఇండియా ర్యాంకు మరియు క్యాట్ ర్యాంకు సాధించిన విద్యార్థలను ఏజీఎం బాలక్రిష్ణారెడ్డి, రాజేష్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.నాగిరెడ్డిలు బుధవారం విద్యార్థులను అభినందించడం జరిగింది.

## మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి రూ.2 లక్షలు సహాయం



**కావలి, మే 6 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం ఒట్టూరు గ్రామానికి చెందిన సింగోటి రాజేష్‌కు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన కారణంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నందున ఇటీవల జువ్వలదిన్నె షిపింగ్ హర్బర్‌కు వచ్చిన మాజీ సిఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి రాజేష్ కుటుంబ పరిస్థితిని ప్లకార్డుల ద్వారా ఆయన దృష్టికి తీసుకెళ్ళడం జరిగింది. కుటుంబం ఎదుర్కొంటున్న కష్టాలను గమనించిన జగన్ వెంటన్ స్పందించ నియోజకవర్గ వైసిపి కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి విషయం తెలియజేసి అవసరమైన ఆర్థికసాయం అందించాలని సూచించారు. ఆయన సూచనల మేరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి స్పందించి సింగోటి రాజేష్ తండ్రి ప్రసాద్‌కు రూ.2లక్షలు ఆర్థికసాయాన్ని ఒట్టూరు వైసిపి నేతల సమక్షంలో అందజేయడంజరిగింది. సింగోటి రాజేష్ కుటుంబసభ్యులు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## పాలిటెక్నిక్ ఫలితాలలో మెథడ్స్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం





**కావలి, మే 6 ప్రభాతవార్త :** ఏపి ప్రభుత్వం విడుదల చేసిన పాలిటెక్నిక్ ఫలితాల్లో మెథడ్స్ విద్యార్థులు చేతికి మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారు. పంచేటి యశ్వంత్ 105మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 1626 ర్యాంకు సాధించడం జరిగింది. ఎస్.మిథు న్‌కుమార్ 84మార్కులతో రాష్ట్రస్తాయిలో 8323 ర్యాంకు సాధించడం జరిగింది. అదే విధంగా వి.ఓంకార్, సిహెచ్ మోహన్ మనోజ్, కె.దిలీఫ్‌కుమార్‌లు రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించడం జరిగింది. ఈసందర్భంగా బుధవారం వీరిని కోచింగ్ సెటర్ డైరెకటర్ ఐ.శ్రీలక్ష్మి అభినందించి ఈ విజయానికి సహకరించిన అధ్యాపకులకు, విద్యార్థుల తల్లిదండ్రులకు, ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మహానాడుకు నెల్లూరు ముస్తాబు

**- ఇఫ్కో కిసాన్ సెజ్‌లో టీడీపీ 44 ఏళ్ల ఆవిర్భావ వేడుకలు**
**- చివరి రోజు 7 లక్షల మందితో భారీ బహిరంగ సభ : ఎమ్మెల్యే**



**కొడవలూరు, మే 6, ప్రభాతవార్త :** మండలం రేగడి చెలికలోని ఇఫ్కో కిసాన్ సెజ్‌లో మహానాడు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించడం జిల్లాకు గర్వకారణమని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44 ఏళ్ల ప్రస్థాన వేడుకలను ఈసారి నెల్లూరులో నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నిర్ణయించడం ఆనందదాయకమన్నారు. యుగపురుషుడు నందమూరి తారక రామారావు జన్మదినాన్ని పురస్కరించుకుని మహా నాడు వేడుకలు నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మహానాడు చివరి రోజు సుమారు 7 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చే ప్రతి కార్యకర్తకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. కోవూరు నియోజకవర్గ నాయకులు, స్థానిక మండల అధ్యక్షుడు నాపా వెంకటేశ్వర్లు నాయుడు, ఇన్‌చార్జి మంగమూరు శ్రీహరి రెడ్డి, బెజవాడ వంశీకృష్ణారెడ్డి, పాశం శ్రీహరి రెడ్డి, కరకట మల్లికార్జున్, భూలోక విజయ్‌కుమార్, కేతు వెంకటరమణారెడ్డి, కరేటి నవీన్‌కుమార్, ఇఫ్కో కిసాన్ సెజ్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

## నందవరం మోడల్ స్కూల్ విద్యార్థిని అభినందించిన డీ.ఈ.ఓ



**నెల్లూరు, మే 6, ప్రభాతవార్త-** విద్య ఇటీవల విడుదలయిన పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యున్నత ప్రతిభ కనపరిచిన నందవరం మోడల్ స్కూల్ విద్యార్థి పి.గోవర్ధన్‌ను జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ రావు ఆధ్వర్యంలో జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈసందర్భగా నందవరం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ తమవిద్యార్థి గోవర్ధన్ 593 మార్కులతో మండల ప్రథమస్థానంతో పాటు ,ప్రభుత్వ పాఠశాలల విభాగంలో ఆత్మకూరు డివిజన్‌లో ద్వితీయ స్థానం, నెల్లూరు జిల్లాలోతృతీయ స్థానం ,మోడల్ స్కూల్ మేనేజ్మెంట్ లో రాష్ట్రంలో ద్వితీయ స్థానం సాధించినందుకు జిల్లా విద్యాశాఖ అధికారి అభినందనలు తెలియజేయటం జరిగిందన్నారు ఆత్మకూరు డివిజనల్ విద్యాశాఖ అధికారి జానకిరామ్, మర్రిపాడు మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య, నందవరం మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు శివకుమార్, నెల్సన్, రమేష్, షకీలా భాను, విద్యార్థి తల్లి అంజలి పాల్గొన్నారు.

## విడవలూరులో చలివేంద్రం ఎక్కడ..?

**: మండుటెండల్లో ప్రజలకు తాగునీటి కష్టాలు** **:అధికారుల నిర్లక్ష్యంపై మండల ప్రజల ఆవేదన**






**విడవలూరు, మే 6ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతున్న వేళ మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలకు వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చే ప్రజలకు కనీస తాగునీటి సౌకర్యం కూడా లేకపోవడం విమర్శలకు తావిస్తోంది. కొడవలూరు మండలంలో మార్చి 26వ తేదీన తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చలి వేంద్రం ఏర్పాటు చేసి ప్రజలకు చల్లని తాగునీరు అం దుబాటులో ఉంచగా, విడవలూరు మండలంలో మాత్రం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. ఇప్పటికే మేనెల ప్రారంభమై ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నప్పటికీ అధికార యంత్రాంగం ప్రజల ఇబ్బందులను పట్టించుకోవడం లేదని మండల ప్ర జలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ పిం ఛన్లు, ఆదాయ ధ్రువపత్రాలు, భూ సమస్యలు తది తర పనుల నిమిత్తం కార్యాలయాలకు వచ్చే వృద్ధులు, మహిళలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొంది. మండుటెండల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## రైతులు గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు, మే6 ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఒక నెలలో నాలుగు పర్యాయాలు గ్రామసభల కోసం ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారని, ఆ ప్రకారం మే నెలలో లేగుంటపాడు గ్రామాన్ని ఎంపిక చేసుకోవడం జరిగిందని కోవూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య తెలి పారు. కోవూరు మండలం లేగుంటపాడు గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ గ్రామసభలో రైతులు, ప్రజలు రెవెన్యూ సమస్యలపై లిఖితపూర్వకంగా అర్జీలు ఇస్తే వాటిని పూర్తిస్థాయిలో పరిష్కరించి సకాలంలో పరిష్కరించేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇటువంటి మంచి అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆరు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్‌రావు, మండల సర్వేయర్ రమేష్ గౌడ్, వీఆర్వో విజయ్, పెన్నా డెల్టా ఆయకట్టు చైర్మన్ జెట్టి రాజగోపాల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## చెన్నై తాగునీటి అవసరాలకు నిటి విడుదల: ఎమ్మెల్యే



**కండలేరుడ్యాం(రాపూరు), మే6ప్రభాతవార్త** మండలంలోని కండలేరు జలాశయం నుండి చెన్నై తాగునీటి అవసరాల నిమిత్తం కండలేరు నీటిని బుదవారం వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ హెడ్ రెగ్యులేటర్ వద్ద వున్న పంప్ హౌస్ ద్వారా విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హెడ్ రెగ్యులేటర్ వద్ద పూజలు నిర్వహించిన అనంతరం నీటిని విడుదల చేసి తదుపరి కండలేరు జలాలకు పూజలు నిర్వహించి, పసుపు, కుంకుమ, పూలను హెడ్ రెగ్యులేటర్ వద్ద జలాశయంలో సమర్పించి గంగ హారతి నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే రామకృష్ణ మాట్లాడుతూ స్వర్గియ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆలోచనలోనుండి తెలుగు గంగ పుట్టిందన్నారు. అందులోని విభాగాలే సోమశిల, కండలేరు అన్నారు. నాటి ఎన్టీఆర్ ముందు చూపుతో నేడు ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సుమారు 1 లక్షా 24 వేల 521 ఎకరాల భూమికి సాగు నీటితో పాటు, రెండు జిల్లాలో ప్రజలకు తాగునీరు అందించడంతో పాటు, చెన్నై నగరవాసుల దాహార్తిని తీర్చే నిమిత్తం ప్రతి ఏడాది 5 టీయంసీల నీటిని అందిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జలాశయంలో 43.09 నీటి నిల్వ వుందని ఇందులో ఒక్కచుక్క నీరు కూడా వృధా కాకుడదన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అణుగుణంగా అధికారులు సమన్వయం చేసుకుంటూ ప్రస్తుతం ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాలోని రైతులకు 2వ పంటకు నీరు అందించేందుకుఈ నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఇందులో చెన్నై తాగునీటి అవసరాలకు 5 టీయంసీలు, నెల్లూరు, తిరుపతి జిల్లాలోని ప్రజలకు సాగునీరు, తాగునీరు నిమిత్తం2 టీయంసీలు, స్వర్ణముఖి బ్యారెజ్‌కు 2 టీయంసీలు, పరిశ్రమలకు 1 టీయంసీ నీటిని కలిపి మొత్తం 10 టీయంసిల నీటిని 130 రోజులలో(సెప్టంబరు15)వరకు నీటిని విడుదల చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం విడుదల చేసిన నీటిలో 1450 క్యూసెక్కుల నీరు రెండు జిల్లాలో రైతులకు సాగు, తాగునీటి అవసరాలకు, 300 క్యూసెక్కుల నీరు చెన్నై నగర వాసులకు తాగునీటీ అవసరాల నిమిత్తం వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు సొసైటీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి, రాపూరు క్లస్టర్ 4 ఇన్‌చార్జ్ టి.ప్రసాద్ నాయుడు నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనారిటి ఉపాధ్యాక్షుడు షేక్ ముక్తియార్, మండల ప్రధానకార్యదర్శి మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు మధు నాయుడు, సహాయ కార్యదర్శి కూనిపోగు కన్నయ్య, నాయకులు చిలకా ప్రసాద్ రెడ్డి, కూకటి పెంచలయ్య, సమయం ప్రసాద్, నల్లవడ్ల బాస్కర రెడ్డి, మండల కార్యదర్శి పి.నరేంద్ర, మూరంరెడ్డి వినయ్ కుమార్ రెడ్డి, నరేష్ నాయుడు, కండలేరు ఇంజనీరింగ్ అధికారులు తదితరులున్నారు.

## నీటి విడుదలలో కండలేరు ఇంజనీరింగ్ అధికారుల నిర్లక్ష్యం అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే



**కండలేరుడ్యాం(రాపూరు), మే6ప్రభాతవార్త** చెన్నై నగరవాసుల తాగునీటీ, ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు, జిల్లాల రైతుల సాగు నీటి, ప్రజల తాగునీటి అవసరాల నిమిత్తం కండలేరు హెడ్ రెగ్యులేటర్‌కు వచ్చిన వెంకటగిరి ఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ కండలేరు ఇంజనీరింగ్ అధికారుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. నీటి విడుదల అనంతరం సమావేశానికి ఏర్పాటు చేసిన ఇంజనీరింగ్ అధికారులు ముఖ్య నాయకులు కూర్చునేందుకు సైతం కుర్చిలు ఏర్పాటు చేయకపోవడంతో నాయకులు ఎండలో నిలుచోవాల్సి వచ్చింది. దీంతో నాయకులు సైతం కనీస మర్యాద లేని చోటుకు ఎందుకు వచ్చామా అంటూ గుసగుసలాడారు. కోట్లాది రూపాయిలు పనులు జరిగే కండలేరులో ఇంజనీరింగ్ అధికారులు కార్యక్రమానికి వచ్చిన నాయకులకు కనీస గౌరవం కూడా ఇవ్వకపోవడంతో వారికి ఎమ్మెల్యేపై ఎంత గౌరవం వుందో అర్ధమైతుంది. ఇకనైన కండలేరు ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు ఇకపై జరిగే కార్యక్రమాలలో అన్న నాయకులకు కాస్త గౌరవం ఇస్తే బావుంటుందని నాయకులు వ్యాఖ్యానిస్తున్నారు.

## 8న శ్రీ గంగమ్మ తల్లి తిరునాళ్ల



**ఉదయగిరి, మే 6, ప్రభాతవార్త** ఉదయగిరి మండల పరిధిలోని గండిపాలెం ప్రాజెక్టు ప్రాంతంలోని గంగమ్మ తల్లి తిరునాళ్ల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు జరగనున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 8న శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు, 9వ తేదీన అమ్మవారికి పంచామృత అభిషేకాలు జల్దీ స్నానం గ్రామోత్సవం, 10వ తేదీ అన్నదానంతో పాటు బండ్లు, పొంగళ్లు నిర్వహించనున్నట్లు నిర్వా హకులు తెలిపారు. పరిసరాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకోవాల్సిందిగా ఆలయ కమిటీ వారు తెలిపారు.